VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★ ★ Regd No. H. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	—	రు. 58-00
6 నెలలకు	22-00	—	29-00
3 నెలలకు	11-25	—	14-50
నెలకు	3-75	—	5-00

సంపుటి 20 సంచిక 138 | విజయవాడ 25-8-1970 మంగళవారం | 6 పేజీలు 12 పై.

నూర్పిళ్ళ యంత్రం

బెంగుళూరు, ఆగస్టు 24

ఒక గంటకాలంలోనే 6 నుంచి 8 క్వింటాళ్ళ మేరకు పైరునుండి ధాన్యాన్ని వేరుచేసే ఒక చిన్న నూర్పిళ్ళ యంత్రాన్ని ఇక్కడ కనిపెట్టారు.

ఇదివరకు వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనాకేంద్రంలో ఈ నూర్పిళ్ళ యంత్రాన్ని ప్రయోగించారు.

ప్రభుత్వం ఉపేక్షించిన చట్టాలు అమలుపరుస్తున్న భూపోరాటం

విజయవాడ పత్రికాగోష్ఠిలో భారతకమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు స్పష్టీకరణ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 24

దేశంలో భూ సమస్య పరిష్కారం చేయనిదే, ఏ సమస్య కూడా పరిష్కారం కాదని, నూటికి 70మంది ప్రజలు భూమి మీద ఆధారపడి జీవించుతున్నప్పుడు ఆ ప్రజలకు భూమి యివ్వకుండా దేశంలో జీవన ప్రమాణాలు పెంచడమనేది కుదరదని, దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందదని, కనుకనే కమ్యూనిస్టు పార్టీ భూ సమస్య ప్రాధాన్యతను గుర్తించి భూ ఆక్రమణ ఉద్యమాన్ని చేబట్టిందని అఖిలభారత కమ్యూనిస్టు ప్రధాన కార్యదర్శి శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు నేటి ఉదయం యిక్కడ పత్రికా విలేకరులగోష్ఠిలో ప్రసంగించుతూ అన్నారు.

23 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను, చేసిన చట్టాలను అమలుపరచక పోగా, ఆచరణలో అందుకు వ్యతిరేక విధానాలను అనుసరించడం జరుగుతున్నందున వాటిని అమలుపరచేటట్లు చేయడం, చట్టసమ్మతమూ, న్యాయసమ్మతమే అవుతుంది పాలకులు విస్మరించేస్తే, ప్రజలు ఆచరణలో తేవడానికై పూనుకొన్నారని ఈ మార్క్సిస్టుపార్టీని కూడా కోరడం జరిగిందని అన్నారు.

భూఆక్రమణ ఉద్యమం ద్వారా సాధించడం జరుగుతున్నదని అన్నారు.

అందువేళనే ఈ ఉద్యమంపట్ల ప్రజల కదిలిక ఎక్కువగా వుందని, అరెస్టులు, లాఠీఛార్జీలు జరిగినదోట్లలో మరింత ఎక్కువగా ప్రజల సమీకరణ అవుతున్నదని అన్నారు.

కొందరు అంటున్నట్లు ఈ ఉద్యమం రాజకీయ ప్రచారం కోరకు ఉద్దేశించిందిగాదని లేకపంటరిగా కమ్యూనిస్టు పార్టీయే చేయాలని అనుకొన్నదిగాదు. దేశ ప్రజలందరికి సంబంధించిన సమస్యగా పరిణమించడం వల్లనే అన్ని రాజకీయ పార్టీలు కదిలి రమ్మని, ముఖ్యంగా ఈ ఉద్యమం ద్వారానే సాధించడం జరుగుతుందని అన్నారు.

ఈ భూ ఆక్రమణ ఉద్యమం ద్వారానే ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక్క నిర్మల్‌క్షేత్రం మినహాయించితే మిగతా చాలా చోట్ల ఆక్రమించిన భూముల్లో నిర్మాణాలు జరిగి, పేద్యం చేసి, వ్యవసాయాన్ని అనుభవించడం జరిగిందని, క్రితం సంవత్సరం నల్లగొండజిల్లా అడ్డగూడూరులో పుడుపోత్తమరెడ్డికి చెందిన 300 ఎకరాలు ఆక్రమించి సాగుచేశారని, ఈ సంవత్సరం మరింత పెద్దయెత్తున పోరాటం జరిగిన తరువాత ప్రభుత్వం లొంగివచ్చి, ఆక్రమణదారులకు పట్టాలు యివ్వక తప్పలేదని అన్నారు.

అలాగే ఒంగోలుజిల్లా కందుకూరులో 10వేలఎకరాలు ఆక్రమించి, సాగుచేయడం జరిగిందని అన్నారు.

భూ ఆక్రమణలో ప్రభుత్వ భూములు, ఆ భూములను ఆక్రమణగా ఆక్రమించుకొని కూర్చున్న భూస్వాముల నుండి ఆక్రమించడం జరుగుతుందని తెలిపారు.

ఇప్పుడిప్పుడు, జగిత్యాలలు, మాత్రమే గాకుండా, పెద్ద పార్టీలుకూడాలు ఇటీవల పెద్దకేతాలను తమ గుప్పెట్లో పెట్టుకొనడం జరుగుతున్నదని, పరిశీలనలో ఆక్రమంగా ఆర్జించిన డబ్బుతో ఈ విధంగా వ్యవసాయం మీదకు మళ్ళినది ఆదాయగడబ్బును కప్పిపుచ్చుకొనడ - ఈ కేతాలు తరంగమంతా 15 సంవత్సరాల నుండి కొనసాగుతున్నవని అన్నారు.

నిర్మాణ హైదరాబాదులోనూ, కలూరాయ ఆర్కోలో పెద్ద పెద్ద కేతాలున్నాయి వాటి పరిసరాలే ఎన్ని ప్రభుత్వ భూములు కూడా ఆక్రమించి ఈ కేతాలను కలుపుకొనడం జరిగిందని ఇలాగే చిరుకు తమిళనాడులో టి.వి.ఎస్. కంపెనీ పెద్ద కేతాల

(మిగతా 5వ పేజీలో)



నెల్లూరుజిల్లా కావలి తాలూకా, అల్లిమడుగు రిజర్వు ఫారెస్టులో 356 ఎకరాల భూమి ఆక్రమించుకుని దున్నుతున్న దృశ్యం.

400 ఎకరాల ఆక్రమణ

గాజులపాలెంలో

గుంటూరు, ఆగస్టు 23

గుంటూరు చిలకలూరిపేట రోడ్డులో ఎనమదలకు మూడు మైళ్ళ దూరంలో పేరి కొండపేటి కొండల మధ్యగల గాజులపాలెంలో 400 ఎకరాలను నేడు పేర్నవజాతీకం ఆక్రమించారు.

ఆక్రమించిన వెంటనే 10 ఎకరాలను దున్నారు మిగతాపొలాన్ని ప్లాట్లుగా విభజించారు ఇప్పుడు ఇంకనుమామి 400ఎకరాలు డి నెం.14లోనుమరో 400ఎకరాలు డి.నెం.15లోను వున్నది. దాదాపు 10 సంవత్సరాల నుండి పెద్ద ఇందాడి కటుంబాలు కొంతభూమిని సాగు చేసుకుంటున్నాయి 1961లో పారెస్టు డిపార్టుమెంటు దౌర్జన్యంగా యీ కటుంబాలను ఎకంగొట్టాలని కటుంబాలుమాత్రం వున్నాయి.

ఈ రోజు దాదాపు 105 మంది పేదలు పెద్ద పూరిగుంపుగా వెళ్ళి భూమిని ఆక్రమించారు.

తాలూకా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ తొన్నుల శేషారెడ్డి, తాలూకా కమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ యం. శేషగిరిరావు, శ్రీ పూల వెంకయ్య, శ్రీ యన్. నాగభూషణం, శ్రీ డి. ప్రకాశరావు, శ్రీ యమ్. తిరుపతయ్యలు యీ రోజు జరిగిన ఆక్రమణకు నాయకత్వం వహించారు.

వరంగల్లు, గుంటూరు జిల్లాలలో

8 వేల ఎకరాల భూమి ఆక్రమణ

వరంగల్, ఆగస్టు 24

ఆగస్టు 1వ తేదీన భూ ఆక్రమణ పోరాటం ప్రారంభమైనప్పటినుంచి వరంగల్ జిల్లాలో 6255 ఎకరాలను, గుంటూరుజిల్లాలో 2120 ఎకరాలను భూమిలేని నిరుపేదలు ఆక్రమించారు

వరంగల్ జిల్లా భూ ఆక్రమణ బక్కకార్యాచరణ కమిటీ ఈ నెల 22వ తేదీన సమావేశమై జిల్లాలో జరిగిన భూ ఆక్రమణ పోరాటాన్ని సమీక్షించింది ఈ క్రింది పత్రికా ప్రకటన విడుదల చేసింది.

"ఆగస్టు 1వ తారీఖున జిల్లాలో భూ ఆక్రమణ పోరాటం ప్రారంభమైంది. జిల్లాలో పెద్దఎత్తున పేదవారు ఆగస్టు 20వ తేదీ నాటికి ప్రభుత్వ బంజర్లను, అటవీ ప్రాంత భూములను కలిపి మొత్తం 6255 ఎకరాలను ఆక్రమించారు. నర్సంపేట తాలూకాలో 3500, వరంగల్‌లో 2055, మహబూబాబాద్‌లో 505, జనగాంలో 180, ఎడవల్లి తాలూకాలో 14 ఎకరాల ఆక్రమించడం జరిగింది.

వరంగల్ మునిసిపాలిటీకి చెందిన భూములనుకూడా ఆక్రమించారు. ఈ భూ ఆక్రమణ సందర్భంలో 100 మంది కార్యకర్తలను అరెస్టుచేశారు.

నర్సంపేటలో 80 మందిని, మహబూబాబాద్‌లో 20 మందిని అరెస్టుచేశారు. వర్ధంపేటకు చెందిన 50 మంది కార్యకర్తలు ప్రస్తుతం వరంగల్ జైల్లో ఉంటున్నారు.

మొత్తం జిల్లాలో 50 ప్రదేశాలలో భూ ఆక్రమణ పోరాటం జరిగింది. అన్నిచోట్లా మొత్తం 10 వేల మంది ప్రజలు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు.

ఆగస్టు 10 న తాలూకా కేంద్రాలలో జరిగిన ప్రదర్శనలలో 1000 మంది పాల్గొన్నారు. భూ ఆక్రమణ పోరాటం పట్ల యువజన సమాఖ్య, అదిరకార్మికసంఘాలు గాఢ సంఘీభావాన్ని ప్రకటించాయి.

గుంటూరులో

గుంటూరుజిల్లా భూపోరాట కార్యాచరణ కమిటీ సమావేశం ఆగస్టు 23న జరిగింది. భూపోరాట కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని నిర్ణయించారు. ఇంతవరకూ జిల్లాలో పార్టీకు బంజర్లు యిరు భూస్వాములు కబ్జాలో వున్న బంజర్లు మొత్తం 1030 ఎకరాలను, గుంటూరు, మంగళగిరి మొదలైన స్థలాలలో నివేశన స్థలాలుగాను 100 ఎకరాలను భూమిలేని పేదలు ఆక్రమించారు. ఇప్పటివరకు మొత్తం 2500 మంది పాల్గొన్నారు. 250 మంది అరెస్టయ్యారు. మొత్తం జిల్లాలో 11 కేంద్రాలలో ఆక్రమణ కార్యక్రమం విస్తృతంగా జరిగింది. జిల్లాలో భూపోరాటాన్ని గురించి యింకా విస్తృతంగా ప్రచారం చేయాలని, కొత్త ప్రాంతాలకు ఉద్యమాన్ని విస్తరించవలసి వస్తుందని అన్నారు.

బెంగాల్‌లో 28 వేల ఎకరాల సాగు

భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన

కలకత్తా, ఆగస్టు 23

పశ్చిమ బెంగాల్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన నిర్వహించబడుతున్న భూ ఆక్రమణోద్యమం సందర్భంగా యిప్పటికి 28 వేల ఎకరాలకుపైగా ఆక్రమించబడినట్లు నే డిక్కడ ప్రకటించారు.

ఆక్రమిత భూమిలో 27,800 ఎకరాలను రైతులు ఇప్పటికే దున్ని సాగుచేశారని కిసాన్ సభ నాయకులు శ్రీ అనంతమిశ్రా నేడొక ప్రకటనలో తెలిపారు.

మే 1 నుండి ఆగస్టు 15 వరకు జరిగిన దాడులు, వారి కిరాయి గూండాల దాడుల్లో 14 మంది మరణించారు. వందమందికి పైగా గాయపడ్డారు.

భూమిని ఆక్రమించిన రైతులపైకోర్టులో 20 వేల కేసులు ప్రారంభమైనాయని ఆయన చెప్పారు.

రాజస్థాన్‌లో అరెస్టులు

నివేశన స్థలాలను డిమాండ్ చేస్తూ మరికొద్దిరోజుల్లో జరగనుంటే ప్రజలు నేడు జైపూర్ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా నివాస గృహంవద్దకు ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా 98 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టు చేశారు.

అరెస్టు అయిన వారిలో 20 మంది మహిళలు కూడా వున్నారు. వీరిని తరువాత పోలీసు అధికారులు విడుదల చేశారు

మధ్యప్రదేశ్ ప్రభుత్వ బెదిరింపు

జూలై 1నుండి కమ్యూనిస్టుపార్టీ, ఆగస్టు 9 నుండి పి. ఎస్. పి., ఎస్. ఎస్. పి. ల సంయుక్తంగా నిర్వహిస్తున్న భూ ఆక్రమణలో పాల్గొనేవారికి, భూ ఎంపిటి కార్యా

(మిగతా 2వ పేజీలో)

వ్యవసాయక పరిశ్రమల ప్రాధాన్యం: రాష్ట్రపతి ప్రసంగం

హైదరాబాద్, ఆగస్టు 24

అధిక జనాభాగల దేశం దేశంలో కేవలం పరిశ్రమల అభివృద్ధి చేయడమేగాక, వ్యవసాయక పరిశ్రమలు కూడా విస్తృతంగా అభివృద్ధి జరిగితేనే దారిద్ర్యం, నిరుద్యోగం లాంటి సమస్యలు పరిష్కరించబడతవని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పేర్కొన్నారు.

ఇండో-విస్కో బేసుల ప్యాక్టరీకి శంకుస్థాపన చేస్తూ శ్రీ గిరి పైవిధంగా సెలవిచ్చారు.

అయితే పరిశ్రమల మధ్య సంతులనం ఇప్పటివరకున్నా స్థాయిలోనే ఆపరిశ్రమలో నిలుస్తుంది. ఆ రెండు పరిశ్రమలు పరస్పరపోషకంగా అభివృద్ధి చెందాలని గిరి అన్నారు.

పెద్ద పరిశ్రమలకు, లేదు పరిశ్రమలకు అవసరమైన అదనపు సాంకేతిక నిపుణులు రూపొందించవలసినదిగా ఆయన ధాతదేశం రాష్ట్రపతి అభ్యర్థించారు.

దేశంలోని సంక్షేమం మన దేశం రాష్ట్రపతి ధైర్యంగా ఎదుర్కొంటున్న అభిప్రాయాన్ని శ్రీ గిరి వ్యక్తంచేశారు.

చుట్టుగుంట భూఆక్రమణలో పాల్గొన్న మహిళాదళం

తిరిగి చలసాని వెంకటరత్నం అరెస్టు

విజయవాడ, ఆగస్టు 24

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చలసాని వెంకటరత్నాన్ని యీ రోజు పోలీసులు అరెస్టు చేశారు. నెంబరు 5 పోలీసుస్టేషన్‌లో వుంచారు.

ఆయనతో ఎవరూ మాట్లాడేటట్లుగా పోలీసు అధికారులు కట్టుదిట్టాలు చేశారు.

శ్రీ చలసాని వెంకటరత్నంను భూ ఆక్రమణ పోరాటం సందర్భంగా యిటీవలనే అరెస్టుచేసి బెయిలుమీద విడుదల చేసిన విషయం పాఠకులెరిగినదే.

నేటి ఉదయం శ్రీయుతులు మర్రీడి చలపతిరావు, పోలిపురం రాములు, దోనే శ్రీకృష్ణ, పదాల జగన్నాథరావులను చుట్టుగుంటవద్ద అరెస్టు చేశారు.

ఉప్పులపాడులో

ఉప్పులపాడు, ఆగస్టు 24

గుంటూరు తాలూకా ఉప్పులపాడులో నేడు 4 ఎకరాల బంజరు భూమిని పేదలు ఆక్రమించారు.

ఈ సందర్భంగా శ్రీయుతులు వేముల వెంకటేశ్వర్లు, దాసరి కోదండరామయ్య, దాసరి వెంకటనుబ్బయ్య, దాసరి రాధాకృష్ణలను పోలీసులు అరెస్టు చేశారు.

పూరిమెట్లలో 30 ఎకరాల ఆక్రమణ

దరిశి, ఆగస్టు 24

ఒంగోలు జిల్లా దరిశి తాలూకా పూరిమెట్ల గ్రామంలో 100 మంది వ్యవసాయ కార్మికులు, పేదరైతులు 30 ఎకరాల ప్రభుత్వ అనాధీన భూమిని ఆక్రమించి దున్నారు.

ఈ కార్యక్రమానికి శ్రీ యుతులు మునయ్య, అప్పయ్య నాయకత్వం వహించారు. ఇంకా గ్రామంలో వున్న 100 ఎకరాల అనాధీన భూమిని కూడా ఆక్రమించుటకు ప్రయత్నిస్తున్నారు.

వర్ధమాన దేశాలలో కార్మిక వర్గానికి తగిన ప్రాతినిధ్యం

లభించాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 24

భారతదేశంలాంటి వర్ధమాన దేశాలలో కార్మికులకు తగిన ప్రాధాన్యం యివ్వాలని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

కొమ్మిది ఆసియా దేశాల యువ కార్మిక నాయకుల శిక్షణాశిబిరానికి శ్రీజగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ యజమానుల కంటే కార్మికులకే నిర్దిష్టమైన ప్రాధాన్యం యివ్వాలన్నారు.

ఆసియన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకత్వాన నిర్వహించబడుతున్న ఈ శిక్షణలో ఆస్ట్రేలియా, సింహళం, భారత్, ఇండోనేషియా, జపాన్, కొరియా, మలేషియా, పాకిస్తాన్, ఫిలిప్పైన్స్‌లకు చెందిన 26 మంది యువ కార్మిక నాయకులు పాల్గొంటున్నారు.

కార్మికులలో హెచ్చుభాగం కొండలాంటివారు. సంప్రదాయక, కార్మికవ్యవస్థకు వెలుపలనున్న వారూనికి, అయితే ఏరికి ఉన్నవి కేవలం వాడ ప్రత్యేకించి బ్రాహ్మణులు పాతి విద్యగా వహించడం ఈ దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలని అన్నారు. కార్మిక వర్గానికి కార్మికవర్గ నాయకత్వం ఉన్నప్పుడే కార్మికులకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు వుంటుందన్నారు.

భారతదేశం లాంటి వర్ధమాన దేశాలు అభివృద్ధి పొందిన పాశ్చాత్య వ్యవస్థల వంటి భిన్నమైన సమస్యలను ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు.

వర్ధమాన దేశాలలో పెట్టుబడి ఉద్యోగ వసతిని పెంచడం పెద్ద సమస్య అని. ఆగ్నేయాసియా దేశాలలో ప్రైవేటు ఈ ధోరణి కనిపిస్తూ వుందని అన్నారు.

దీనికిముందు పార్లమెంటు సభ్యులు డా॥ మైత్రేయులోను ఈ శిక్షణా శిబిరం అధ్యక్షులు హోదాలో సదస్యులకు స్వాగతం చెప్పారు.

పంజాబ్‌లో అరెస్టుల సంఖ్య పెరుగుదల

చండీఘర్, ఆగస్టు 24

పంజాబ్ రాష్ట్రంలో, భూ ఆక్రమణ సందర్భంగా గత 24 గంటలలో 37 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టు చేయడంతో రాష్ట్రంలో మొత్తం అరెస్టుల సంఖ్య 1180 కి పెరిగిందని అధికార ప్రతినిధి తెల్పారు.

నేడే చూడండి!

శ్రీరామ చిత్రా నిర్మించిన

తల్లితండ్రులు

మఖ్దూం కవిత

సుప్రసిద్ధ ఉర్దూ కవి, కార్మిక నాయకుడూ, కమ్యూనిస్టునేత మఖ్దూం మొహియుద్దీన్ ప్రథమ వర్ధంతి సందర్భాన ఆయన స్మృతికార్థం విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్ సమర్పించిన కవితా సంపుటి.

ప్రఖ్యాత తెలుగు కవులు గజ్జల మల్లారెడ్డి, దాశరథి, సి. నారాయణ రెడ్డి, రాంభట్ల కృష్ణమూర్తి, కౌముది గార్ల రసవత్తర అనువాద ఖండికలు.

ప్రముఖ కార్మిక నాయకుడు రాజబహదూర్‌గౌడ్ రచించిన మఖ్దూం జీవిత, సాహిత్య పరామర్శతో.

100 పేజీలు * వెల : రెండు రూపాయలు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్ : : విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజార్ : : హైదరాబాద్

ఆగస్టు 28 విడుదల
ఉదయంతోటతో

బాంధవ్యాలను కూడా
ధ్వంసంచేసే ధనమహిమ!
డబ్బు మనుషుల్ని ఎలా
మార్చేస్తుందో చూడండి...



ఆడజన్మ

శ్రీ జీవితంలోని వెలుగు నీడలను
సహజంగా చిత్రీకరించిన చక్కని చిత్రం.
చరిత్ర విజయలక్ష్మీమూవీస్‌వారి చిత్రం.

నిర్మాత : జి. వి. యస్. రాజు
దర్శకుడు : వి. యస్. మూర్తి
మాటలు : ఛమిరిపాటి
సంగీతం : మాస్టర్ వేణు

సర్వత్ర విడుదల
సోర డిస్ట్రిబ్యూటర్స్, అనిల్‌ప్రసాద్ ఎంటర్ ప్రైజెస్

కన్ననూర్ జిల్లా సిండికేటు అధ్యక్షుని రాజీనామా

కన్ననూరు, ఆగస్టు 24

కేరళ మధ్యంతర ఎన్నికలలో సిండికేటు అధ్యక్షుల ఎన్నిక విషయమై పార్టీలో విభేదాలు మరింత తీవ్రతరమైనందున కన్ననూర్ జిల్లా సిండికేటు అధ్యక్షులు శ్రీ ఎం. కృష్ణకృష్ణన్ రాజీనామా చేశారని తెలుస్తోంది.

ఆయన తన రాజీనామాను కేరళ సిండికేట్ అధ్యక్షులు శ్రీ టి. వి. బాలాకు పంపి గ్రామ్ ద్వారా సంపారు.

ఇది ఇలా ఉండగా కేరళ సిండికేటు యువజన శాఖ అధ్యక్షుడు మురళీధరన్ తెలిపారు. ఎన్నికలకు పార్టీ అభ్యర్థులను ఎంపికలో యువజనులకు తగిన ప్రాధాన్యం యివ్వాలని తమను డిమాండ్ చేశారు.

ఆఫీసర్ల బెడద భరించలేక ఉద్యోగి ఆత్మహత్య

హైదరాబాదు, ఆగస్టు 23

మైసూరు రాష్ట్రపు తూర్పు. ఇరుపుల శాఖకు చెందిన ఒక ఇన్స్పెక్టర్ పై ఆఫీసర్ల దోపిడీ వలన పట్టణ హోటల్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు.

తనపై ఆఫీసరులు యిద్దరు తన వద్ద డబ్బు తీసుకొన్నారని, అయినాతనను బాధిస్తున్నారని అందువలన తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని తెలియజేస్తూ ఒక లేఖ వ్రాశాడు.

ఆఫీసర్లు తీసుకున్న డబ్బు వివరాలు తెలిసి, ఆఫీసర్లపై చర్య తీసుకొనవలసిందని పోలీసులను కోరాడు.

స్టెర్లింగ్ విలువ మరోసారి తగ్గింపు అనివార్యమా?

లండన్, ఆగస్టు 24

బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి ఇతర చర్యలు ఉపయోగపడకపోతే మరో సారి స్టెర్లింగ్ విలువ తగ్గించడం అవసరమౌతుందని సాంఘిక, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన జాతీయ సంస్థ నేడు హెచ్చరించింది.

ద్రవ్యోల్బణం యిప్పటికంటే ఇంకా పెరగని రీతిలో విధానము వస్తువుల ఉత్పత్తులను పెంచాలని ఈ సంస్థ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఆర్థిక, లేదా ద్రవ్య నిరోధంతో ప్రస్తుత ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం సందేహాస్పదమని కూడా ఈ సంస్థ పేర్కొన్నది.

పోలీసుల దౌర్జన్యంపై విచారణ జరపాలి

శాసనసభా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు డిమాండ్

విజయవాడ, ఆగస్టు 23

చుట్టుగుంట ప్రాంతంలోను, విశాలాంధ్ర కార్యాలయం ముందు యీ రోజు సాయంత్రం జరిగిన విచక్షణ రహితమైన లాఠీ చార్జీలను శాసనసభా కమ్యూనిస్టు నాయకులు, శాసన మండలి సభ్యులు అయిన శ్రీ వై. వి. కృష్ణా రావు ఖండిస్తూ పోలీసు దౌర్జన్యాలపై విచారణ జరిపించాలని నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు.

శ్రీ కృష్ణారావు తమ ప్రకటనలో యింకా యిలా పేర్కొన్నారు.

ఈ సాయం కాలం విశాలాంధ్ర ఆఫీసులోకి జొరబడి, ఆఫీసులోనున్న కార్మికులపై పోలీసులు క్రూరంగా లాఠీఛార్జి చేశారు. షేక్‌బాషా, వంగవందు అప్పారావులకు బలంగా దెబ్బలు తగిలాయి. విశాలాంధ్ర ఆఫీసు ఆవరణలోకి అక్రమంగా జొరబడి కార్మికులపై లాఠీఛార్జి చేయడం ఇది రెండవ సారియం.

విశాలాంధ్ర ఆఫీసు ముందున్న ఇళ్ళలోకి పోలీసులు జొరబడి అనేక మంది స్త్రీ పురుషులను క్రూరంగా బాదారు. దెబ్బలు తగిలిన వారిని చాలా మందిని నేను చూశాను.

పోలీసులు మితిమీరి ప్రవర్తించారనేది స్పష్టం. పోలీసులు ప్రశాంతతను భంగపరచి వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారు. ఈ సాయంకాలం జరిగిన పోలీసు దౌర్జన్య కాండను మితిమీరిన ప్రవర్తిం చడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

ఈ దౌర్జన్యకాండపై తక్షణం తగిన విచారణ జరపాలని, మితిమీరి అక్రమంగా ప్రవర్తించిన అధికార్లపై తగు చర్యతీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీహరిరావు ప్రభృతుల విడుదల

మచిలీపట్నం, ఆగస్టు 23

మచిలీపట్నం కమ్యూనిస్టు నాయకులు శ్రీ యం. శ్రీహరిరావును నిన్న జైలర్ పై విడుదల చేశారు.

ఆగస్టు 14 వ తేదీన 151 సెక్షన్ క్రింద అరెస్టు చేయబడిన మెట్ల వీరయ్య, రావూరి రాములు, గోనా నిరీక్షణరావు, నాగిశెట్టి పున్నయ్యలను కూడా విడుదల చేశారు.

ఆగస్టు 15 వ తేదీన అరెస్టయిన మరో 15 మందిని కూడా జైలర్ పై విడుదల చేశారు.

ప్రభుత్వం కొనసాగింపుకు కాంగ్రెస్ సుముఖత

యు. పి. లో

లక్నో, ఆగస్టు 23

ఉత్తరప్రదేశ్‌లో బి. కె. డి. నాయకత్వాన ఉన్న మిశ్రమ మంత్రివర్గ కొనసాగింపు వల్ల నేడిక్కడ జరిగిన కాంగ్రెసు రాష్ట్ర కార్యవర్గం, పార్లమెంటరీబోర్డుల సమావేశంలో చాలమంది తమ సుముఖతను వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితులలో ఈ కొనసాగింపు అవసరమని మెజారిటీ సభ్యులు భావించారు.

మొత్తంమీద కాంగ్రెసు నాయకులు శ్రీ త్రిపాఠీ, బి. కె. డి. నాయకులు ప్రదర్శన్ సింగ్‌ల మధ్య చర్చలు జరిగిన అనంతరం ఒక సాధారణ కనీస కార్యక్రమం అవసరమని సమావేశం అభిప్రాయపడింది.

మిశ్రమ మంత్రివర్గం విచ్ఛిన్నమయ్యే ఎట్టి పరిస్థితులు సృష్టించబడరాదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు. ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ చెప్పారని తెలుస్తోంది. బి. కె. డి., కాంగ్రెస్ విధివంపై కాంగ్రెస్ నాయకులు ఒక నిర్ణయం చేయడానికి తగు కాలం తీసుకోవాలని వారు చెప్పారు.

త్రిపాఠీకి అధికారం

మిశ్రమ మంత్రివర్గం నిరాటంకంగా కొనసాగేందుకు తనవంతు తీసుకునే విషయమై ఏ నిర్ణయ, అధ్యక్షులు శ్రీ త్రిపాఠీకి అధికారం యివ్వబడింది. శ్రీ త్రిపాఠీకి ఆ అధికారమిస్తూ తీర్మానం ఆమోదించేముందు కాంగ్రెస్ శాసనసభ్యులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.

తర్వాత పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఆగర్వాల్ పత్రికల వారితో మాట్లాడుతూ, కాంగ్రెసు సభ్యులు, మంత్రుల ఆలోచన విధానాలు ఒకే మాదిరిగా వున్నాయన్నారు.

యూనివర్సిటీల ఆర్డినెన్సు వట్ల తమ సభ్యుల విచారం తెలిపారన్నారు.

కనీస కార్యక్రమమేదైనా రూపొందించబడితే అని ప్రశ్నించగా, మిశ్రమ మంత్రివర్గ పని విధానానికి శ్రీ త్రిపాఠీ అదేక సూత్రాలు తయారుచేసి, ఒక కనీస కార్యక్రమం రూపొందిస్తారు. ఆగస్టు 29, 30 లలో జరిగే కార్యవర్గ సమావేశం ముందు యిది ప్రవేశపెట్టబడుతుందన్నారు.

వారణాసిలో కాంగ్రెస్ మహాసభ

కాంగ్రెసు పార్టీ 74 వ మహాసభలు వచ్చే జనవరిలో వారణాసిలో జరుపాలని సమావేశం నిర్ణయించింది. అధ్యక్షత సంప్రదాయబద్ధంగా శ్రీత్రిపాఠి ఎన్నుకోబడ్డారు. సభ్యులుగా పి. సి. సి. సభ్యులే వ్యవహరిస్తారు.

ఇటీవలి వరదల గురించి సమావేశం చర్చించింది. సత్వర సహాయం కావాలని డిమాండ్ చేశారు. కొండ ప్రాంతాల్లో పెనుక బడ్డవారి గురించి చర్చించి వీరి సమస్యల పరిష్కారానికి ఒక ఉన్నతాధికార కమిషన్‌ను నియమించే అధికారాన్ని శ్రీత్రిపాఠీకి యివ్వడమైంది.

ఆర్డినెన్సుకు బి. కె. డి. ఆహ్వానం

పి. డి. పట్టం, యూనివర్సిటీల్లో విద్యార్థి యూనియన్ల ప్రాతిపదికన్ని యూనివర్సిటీ యాక్టానికి సవరిస్తూ చేయబడ్డ ఆర్డినెన్సును బి. కె. డి. కార్యవర్గం నేడు ఆహ్వానించింది. పైగా ఆ ఆర్డినెన్సు ప్రకారమే విద్యార్థి యూనియన్లను నియమించడమేగాక రాష్ట్రాన్ని పట్టి ఉల్లంఘన నుండి రక్షించినదని పేర్కొన్నది.

బరబ్‌సింగ్ నాయకత్వాన ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకొందని శ్లాఘించింది.

జె రామవర్మ ఆరోపణ

బి. కె. డి. కాంగ్రెసు విధిని వ్యతిరేకించే వారికి కాంగ్రెస్‌లో పైచేయి లభించినట్టు ఉన్నదని ఉత్తరప్రదేశ్ బి. కె. డి. అధ్యక్షులు శ్రీ జె రామవర్మ నేడిక్కడ ఆరోపించారు.

మంత్రివర్గంలో బి. కె. డి. సభ్యులిద్దరికి పైచేయి అయ్యిందన్న కాంగ్రెసు ఆరోపణలు ఆధారరహితాలన్నారు. చిన్నటి కాంగ్రెస్ సమావేశం వెల్లడించిన అభిప్రాయాలు మంత్రి వర్గంలోని సహకారం చైతన్యం మొదలైన వాటిని తీవ్రంగా దెబ్బతీయగలవన్నారు. మిశ్రమ మంత్రివర్గంతో కాంగ్రెసువారు తమ విధానాలనే ఉల్లంఘించారన్నారు.

విద్యామంత్రి రాజీనామా?

విద్యామంత్రి శ్రీ దయాభుజశర్మ తన రాజీనామా పత్రాలను తమ పార్టీ అధ్యక్షులు శ్రీ త్రిపాఠీకి సమర్పించారన్నారని పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఆగర్వాల్ నేటి రాత్రి విలేకరులకు తెలియజేశారు.

యింగబర్క్ నాయకులు శ్రీ చంద్రశేఖరు విద్యామంత్రికి నిన్న జరిగిన ఘర్షణ కారణంగా ఆయన రాజీనామా చేశారని అని వర్ణించగా నేను దీన్ని తిరస్కరిస్తున్నాను. అటువంటిదేమీ జరగలేదన్నారు.

జంటనగరాల్లో 20 మంది మృతి

భారీ వర్షాలవల్ల ఇళ్ళు కూలిన దుర్ఘటనల్లో

హైదరాబాద్, ఆగస్టు 23

వారంరోజులుగా రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురిసినభారీ వర్షాలవలన, ఇండ్లుకూలి దాదాపు 20 మంది చనిపోయారు.

వరదల వలన కృష్ణానది నీటి మట్టం యింకా పెరుగుతున్నది. అయితే గోదావరి వరదల ఉధృతి తగ్గుముఖం పట్టింది.

గోదావరి తగ్గుముఖం

రామేశ్వరం అనకట్టవద్దనున్న నీటి మట్టం ఈరోజు సాయంత్రం 7 గంటలకు 16.1 అడుగుల నుండి 11.9 అడుగులకు తగ్గింది. ఇదేవిధంగా భద్రాచలం వద్ద నీటి మట్టం 58.8 అడుగులనుండి 54.5 అడుగులకు తగ్గింది.

కృష్ణ నీటిమట్టం పెరుగుదల

విజయవాడ ప్రకాశం బారేజీవద్ద కృష్ణా నది నీటిమట్టం 11.9 అడుగుల నుండి 12.4 అడుగులకు పెరిగింది.

జంటనగరాల్లో ఇళ్లు కూలిపోయి మరో నలుగురు ఈరోజు చనిపోవడంతో మొత్తం మరణాల సంఖ్య 16 కి పెరిగింది.

ఒక్క జంటనగరాల్లోనే దాదాపు 200 ఇండ్లు కూలిపోయాయని అధికారవర్గాలు తెలియచేస్తున్నాయి.

బి. బి. సి. మహాసభ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

భారతదేశంలో తమ కార్యకలాపాలన్నిటినీ నిలిపి వేయవలసిందిగా బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్‌ను ప్రభుత్వం కోరినట్లు విశ్వసనీయ వర్గాలు తెలియచేస్తున్నాయి.

భారతదేశంపై బురద చల్లే కార్యక్రమాలను నిలిపివేయవలసిందిగా భారతదేశం చేసిన ఆదేశాలను పెడచెవిన పెట్టినందువలన ప్రభుత్వం ఈ ఉత్తర్వు జారీచేసిన్నట్లు తెలుస్తోంది.

జనకాంగ్రెస్ డిమాండ్‌కు స్వతంత్రపార్టీ తిరస్కృతి

భువనేశ్వర్, ఆగస్టు 24

ఒరిస్సాలో మధ్యంతర ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ జనకాంగ్రెస్ చేసిన తీర్మానాన్ని రాష్ట్రస్వతంత్రపార్టీ నేడు తిరస్కరించింది.

మూడురోజులపాటు జరిగిన రాష్ట్ర స్వతంత్రపార్టీ సమావేశం నేటితో ముగిసింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా శాసన సభను రద్దు చేయడం న్యాయ సమ్మతం కాదని సమావేశం ఒక రాజకీయ తీర్మానాన్ని ఆమోదించింది.

రాష్ట్ర రాజకీయ పరిస్థితిని పునః సమీక్షించిన అనంతరం, ప్రస్తుత మంత్రివర్గాన్ని కొనసాగించాలని పార్టీ నిర్ణయించింది.

మసానీ విముఖత

భువనేశ్వర్, ఆగస్టు 23

ఒరిస్సా శాసనసభను రద్దు చేయవలసిన అవసరం తనవద్దటంలేదని స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ యం.ఆర్. మసానీ నేడిక్కడ అన్నారు.

శాసన సభను రద్దుచేసి, జన కాంగ్రెసు డిమాండ్ చేసినట్లు తిరిగి ఎన్నికలు జరిపించేందుకు తగు కారణాలు తనకు కనబడడం లేదని ఆయన అన్నారు.

టర్కీ ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 24

8 మంది సభ్యుల టర్కీ పార్లమెంటరీ ప్రతినిధివర్గం నేటి ఉదయం ఇక్కడికి వచ్చింది. లోక్‌సభ స్పీకరు శ్రీ ధిల్లాన్ ఆహ్వానంపై వీరు ఇక్కడ పాతిక పర్యటన సాగిందనున్నారు.

ప్రతినిధివర్గానికి టర్కీ జాతీయ శాసన సభాధ్యక్షులు ఫైరూజ్‌ఖాన్ నాయకత్వం వహిస్తున్నారు.

వారు తమ పర్యటన సందర్భంగా, ప్రధాని, విదేశాంగమంత్రి, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ఉప రాష్ట్రపతిని కలుసుకుంటారు.

రేపు వారు పార్లమెంటు సభ్యులతో చర్చలు జరుపుతారు.

యక్సోపో-70 కి ఫ్యాక్టరీ యజమానుల బృందం పయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 24

ఢిల్లీ ఫ్యాక్టరీ యజమానుల ఫెడరేషన్‌కు చెందిన 21 మంది సభ్యుల బృందం రేపు ఒసాకా బయలుదేరుతుంది. ఎక్సోపో-70ని చూసేందుకు వీరు వెళ్ళుతున్నారు.

జపాన్‌తో పాటు ఎక్సోపో పాల్గొనే దేశాలతో వ్యాపార సంబంధాలు ప్రారంభించేందుకు వీరు పరిశీలన జరుపుతారు.

మార్క్సిస్టు పార్టీ స్వార్థ చింతన

బెంగాల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ విమర్శ

కలకత్తా, ఆగస్టు 23

"దుర్బుద్ధితో కూడిన" దుర్గాపూర్ సమ్మెను బేషరతుగా ఉపసంహరించడాన్నుండి కార్మికులు గుణపాఠాలు తీసుకోవాలని కోరుతూ, "మార్క్సిస్టు పార్టీ స్వార్థపర ప్రయోజనాలకు ఉపయోగపడటానికి" భవిష్యత్‌లో తిరస్కరించగలరన్న ఆశాభావాన్ని ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధితమైన బెంగాల్ ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వ్యక్తం చేసింది.

దుర్గాపూర్‌లో తుపాకులతో పోరాటం అని మార్క్సిస్టుపార్టీ ఇచ్చిన పిలుపు అక్కడి కార్మికుల ఐక్యతకు, వారి హక్కులకు తీరనినష్టం కలిగించిందని బి. పి. టి. యు. సి. తెలిపింది.

ఉమ్మడి సమస్యలపై ఐక్య ట్రేడ్ యూనియన్ కార్యాచరణను రూపొందించే రీతిగా ప్రజాతంత్ర శక్తులకుగాను తమ ఐక్యతను తిరిగి నిర్మించుకోవలసిందిగా కార్మికులను కోరింది.

ఈ ప్రకటనపై బి. పి. టి. యు. సి. అధ్యక్షులు డాక్టర్ రణేన్ సేన్, ఎం. పి., ఉపాధ్యక్షులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా, ఎం. పి. మహమ్మద్ ఇలియాస్ సంతకాలు చేశారు.

సోషలిస్టు యూనిటీ సెంటర్ కార్యదర్శి శ్రీ విహార్ ముఖర్జీ మాట్లాడుతూ దుర్గాపూర్ గౌరవ ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఒక విషాదకరమైన అధ్యాయమని అభివర్ణించారు.

మహత్తరమైన ప్రకాశంగా ప్రయోజనాలను లక్ష్యపెట్టనివారి నిర్దేశకమైన చర్యలు అనివార్యమైన ఎలితమే ఇది అని ఆయన అన్నారు.

దుర్గాపూర్ సమ్మె విరమణ

కలకత్తా, ఆగస్టు 23

ఆగస్టు 28 న తాము జరపబోయే బంద్‌ను "ప్రస్తుతం రాష్ట్రంలో మారిన చెందిన పరిస్థితి" దృష్ట్యా విరమించుకుంటున్నట్లు మార్క్సిస్టుపార్టి నాయకత్వాన గల రాష్ట్రీయ సంగ్రామ సమితి, 12 జులై కమిటీ నేటి రాత్రి ప్రకటించింది.

వాస్తవంగా పరిస్థితి ఏమి మారుచెందింది? వారు వివరించలేదు. మున్నెన్నడూ లేనంతటి తీవ్రతకాంక్ష దృష్ట్యా దుర్గాపూర్ కార్మికుల సమ్మె ఉపసంహరించవలసి వచ్చిందని తమ తీర్మానంలో తెలిపారు.

సంగ్రామ సమితి, జులై కమిటీ సమావేశం అనంతరం మాజీ ఆర్. ఎస్. పి. మంత్రి శ్రీ జతిన్ చక్రవర్తి పత్రికా గోష్ఠిలో ఈ విషయం చెప్పారు.

మార్క్సిస్టు నాయకులు శ్రీ హరేకృష్ణ కోనార్, విజేష్ ఘోషులు కూడా ఈ గోష్ఠికి హాజరైనారు.

దుర్గాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో 11 రోజుల సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న కార్మికులను అభినందించారు. 15 వేలమంది కేంద్ర రిజర్వు పోలీసులు, ఇతర సాయుధ పోలీసుల సహాయంతో కాంగ్రెస్ ప్రభుత్వం దీర్ఘకాలపు దిగులు అన్నారు.

"మన విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఐక్య మోర్చాలకి, భవిష్యత్తులో సమాన్య విజయవంతంగా ఎదుర్కొనడానికి ప్రాతిపదికను సిద్ధంచేయడం, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఇతర రంగాలలోని క్రమశిక్షణ సమ్మెకు మద్దతుగా" దుర్గాపూర్ కార్మికుల ఉద్యోగుల సమ్మెకు సంగ్రామ సమితి, జిల్లా కమిటీ మెజారిటీ నిర్ణయం ప్రకారంపనిచేయ యిన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం, దుర్గాపూర్ ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికుల పట్ల ఎలా ప్రవర్తిస్తుంది, ఎలా కార్మికులపై పగసాధింపుతో దమనకాండను దిగుతున్నదీ అన్న విషయాన్ని కూడా జాగ్రత్తగా పరిశీలించామని వారి తీర్మానం పేర్కొన్నది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు, ట్రాంవే సిబ్బంది, ఇంజనీరింగు కార్మికులు తమ సమ్మె తలపెట్టినట్లు వారి తీర్మానం పేర్కొన్నది.

దుర్గాపూర్ కార్మికులు బేషరతుగా లొంగిపోవడంవల్ల కొన్ని గొప్పలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని శ్రీ చక్రవర్తి పత్రికావారికి చెప్పారు.

భవిష్యత్‌లో జాగ్రత్తగాండి ట్రేడ్ యూనియన్‌లను కేవలం ఆర్థిక డిమాండ్‌లకే పరిమితంచేసుకుండా వాటికి రాజకీయ చైతన్యం కలిగిస్తామన్నారు. రాజకీయ చైతన్యం మొద్దుబారుచేసే పక్షపాత రాజకీయాలతో కాదన్నారు. ఈ ఉద్యమం మరింత జాగరూకతతో, విశాలాధారపరిధిపై ఐక్యంగా వుండాలన్నారు.

బంగ్లా కాంగ్రెస్ హర్షం

"అనవసరమైన సమ్మెను బేషరతుగా ఉపసంహరించుకున్న దుర్గాపూర్ కార్మికులను బంగ్లా కాంగ్రెస్ కార్యదర్శివర్గం అభినందించింది.

మార్క్సిస్టుల పక్షపాత ప్రయోజనాలను నెరవేర్చుకోవడమే రాజకీయ దురుద్దేశంతో ఈ సమ్మె తలపెట్టబడిందని శ్రీ అజయ్ ముఖర్జీ అధ్యక్షతన సమావేశమైన బంగ్లాకాంగ్రెస్ కార్యదర్శివర్గం తీర్మానించింది, కార్మికవర్గ ప్రయోజనాలను, సామాజిక ఆర్థిక స్థితిని మార్క్సిస్టుపార్టి నిత్య పెట్టలేదన్నారు.

సాధారణ ప్రజాభీకరణంకోసం కార్మిక వర్గంనుండి కూడా మార్క్సిస్టుపార్టి ఏకాకి అయిందని వారి సమ్మె విరమణ విరూపిస్తున్నదని వారు పేర్కొన్నారు.

సమ్మె విరమణ

మిగతా యూనియన్లకు ఒక గుణపాఠం

హైదరాబాదు, ఆగస్టు 24

దుర్గాపూర్‌లో మార్క్సిస్టులు ప్రారంభించిన సమ్మెను బేషరతుగా విరమించడం తోటి "కార్మికవర్గ ప్రయోజనాలను దుస్సాహసిక విధానాలు ఎంతమాత్రం సాధించలేవు" అని హైదరాబాద్ కార్మిక సంఘం పేర్కొంటూ భావించాయి.

దుర్గాపూర్ కార్మికులలో అత్యధిక సంఖ్యాకులు సమ్మెలో చేరడానికి తిరస్కరించినందున, మార్క్సిస్టులు ఆ సమ్మెను బేషరతుగా విరమించుకోవలసి వచ్చింది.

ట్రేడ్ యూనియన్‌లో ఎలాంటి సంబంధం లేని ఒక కేసులో ఒక మార్క్సిస్టుకార్యకర్త యిరుక్కున్నాడు. ఆనంతరమే సాకుచేసుకుని మార్క్సిస్టులు సమ్మెనుప్రారంభించారు.

ఎ. ఐ. టి. యు. సి. అధ్యర్యాన ఉన్న యూనియన్ ఆ సమ్మెలో చేరడానికి నిర్వ్యంద్యంగా నిరాకరించింది. యూనియన్ అలా సమయోచితంగా, సక్రమంగా ప్రవర్తించడంతోటి, ట్రేడ్ యూనియన్ల ప్రజాతంత్ర పద్ధతిపైనే ప్రజానిర్వాణకలిగేలాచేసింది.

యూనియన్ కూడా జాగ్రత్తగా పరిశీలించామని వారి తీర్మానం పేర్కొన్నది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు, ట్రాంవే సిబ్బంది, ఇంజనీరింగు కార్మికులు తమ సమ్మె తలపెట్టినట్లు వారి తీర్మానం పేర్కొన్నారు.

దుర్గాపూర్ కార్మికులు బేషరతుగా లొంగిపోవడంవల్ల కొన్ని గొప్పలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని శ్రీ చక్రవర్తి పత్రికావారికి చెప్పారు.

భవిష్యత్‌లో జాగ్రత్తగాండి ట్రేడ్ యూనియన్‌లను కేవలం ఆర్థిక డిమాండ్‌లకే పరిమితంచేసుకుండా వాటికి రాజకీయ చైతన్యం కలిగిస్తామన్నారు. రాజకీయ చైతన్యం మొద్దుబారుచేసే పక్షపాత రాజకీయాలతో కాదన్నారు. ఈ ఉద్యమం మరింత జాగరూకతతో, విశాలాధారపరిధిపై ఐక్యంగా వుండాలన్నారు.

వట్టణపోలీసు కమిషనర్ ఈ ప్రాంతంలో 24 గంటల కర్ఫ్యూను విధించారు.

భారత్ - సోవియట్ వాగ్దాన ఒప్పందం పునరుద్ధరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 24

భారత్‌నుండి వాగ్దానాలను కొనడానికి ఒప్పందాన్ని ఈ సంవత్సరం లోగా సోవియట్ - యూనియన్ పునరుద్ధరించవచ్చునని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

1975-76 నాటికి భారత్ నుంచి 54 వేల ప్రత్యేక వాగ్దానాలను కొంటామని, 1968 లో సోవియట్ యూనియన్ ఒక ఒప్పంద పత్రంలో సంతకం చేసింది. తర్వాత ధరల విషయమై బయలుదేరిన సమస్యలతోటి ఆ ఒప్పందం మేరకు సోవియట్ యూనియన్ భారతదేశం వాగ్దానాలు కొనలేదు.

ఈ ఒప్పందం అమలులో భారతదేశానికి రు. 800 కోట్ల విలువ చేసే విదేశీ మారక ద్రవ్యంలభిస్తుంది.

జపాన్-భారత్ మధ్య విదేశాంగ స్థాయిలో సమావేశ ప్రతిపాదన

టోక్యో, ఆగస్టు 24

జపాన్, భారత్ దేశాల మధ్య విదేశాంగ మంత్రిత్వ స్థాయిలో తరచు సమావేశాలు జరిపే విషయాన్ని జపాన్ విదేశాంగమంత్రి తీవ్రంగా పరిశీలించవచ్చునని జపాన్ విదేశాంగ కార్యాలయ వర్గాల వారు నేడిక్కడ చెప్పారు.

భారత్, పాకిస్తాన్ దేశాలతో వారం రోజుల వారు ఏర్పాటించిన కీలకపని నిన్న రాత్రి యిక్కడికి చేరారు. భారత ఉపఖండంలో ఘర్షణమైన తన పర్యటన పట్ల ఆయన సంతృప్తి చెందారని వారు చెప్పారు.

ఈ పర్యటన సందర్భంలో ప్రధాన పరిస్థితి గురించి ప్రత్యేకించి ఆసియాలో పరిస్థితి గురించి భారతదేశ అంతరాన ఏమిటో కీలక ఇవి తెలుసుకోగలిగారనివారు చెప్పారు.

భారతదేశంలో తన పర్యటనా ఫలితాలను, భారతీయ నాయకులతో చర్చించిన ఫలితాలను గురించి దీర్ఘకాలిక ప్రాతిపదికపై అంచనా వేసుకోవాలని కీలక ఐ.టి. నేడు జపాన్ విదేశాంగశాఖ సీనియర్ అధికారులతో చెప్పారు. జపాన్‌పట్ల భారతదేశానికి మక్కువ ఉండాలని ఆయన అన్నారు.

పెద్దాపురం మునిసిపాలిటీ ప్రకటన

1965 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టములోని 81, 83 మరియు 85 సెక్షనులు అనుసరించి ది. 1-10-1970 నుండి పెద్దాపురం మునిసిపల్ ఏరియాలో గల ఇండ్లపై యీ క్రింద పుదహరించిన ప్రకారము అర్థ సంవత్సరమునకు ఆస్తి పన్నులు విధించుటకుగాను పెద్దాపురం మునిసిపల్ కౌన్సిలువారు ది. 22-5-70 గల నెం. 64 యు, గల తీర్మానములో ప్రతిపాదించి, అభ్యంతరములు విలువగా ఎట్టి అభ్యంతరములు రాకపోవుటవలన ది. 30-7-70 గల నెం. 159 గల తీర్మానములో సదరు రేట్లప్రకారం ఖాళీస్థలములపై ఆస్తిపన్ను విధించుటకు ఖాయముచేసిరి.

ఖాళీ స్థలములపై పన్ను

ఇండ్లకు ఆనుకొనియుండు స్థలములు మరియు వ్యవసాయపు పనులకు ఉపయోగించు స్థలములు మినహా మిగతా ఖాళీ స్థలములపై మూలధనపు విలువపై అర్థసంవత్సరమునకు పన్ను.

నూటికి అర్థసంవత్సరమునకు పన్ను.

	రు.పై
సాధారణ పనులకు	0-36
నీటి పనులకు	0-18
మురుగునీటి పనులకు	0-09
లైటింగ్ పనులకు	0-18
స్కావెంజింగు పనులకు	0-09
మొత్తం	0-90

పై సూచించిన ఆస్తిపన్నుపై 20 శాతము విద్యాపన్ను ప్రతిహుత్తి మాఫాయికి రు. 0-04 పైసలు కొన్నుగ లైబ్రరీపన్ను విధింపబడును.

కార్యదర్శి,
పెద్దాపురం మునిసిపాలిటీ.

పెద్దాపురం మునిసిపాలిటీ ప్రకటన

1965 వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టములోని 81 మరియు 85 సెక్షన్లు అనుసరించి 1-10-1970 నుండి పెద్దాపురం మునిసిపల్ ఏరియాలో గల ఇండ్లపై యీ క్రింద పుదహరించిన ప్రకారము అర్థ సంవత్సరమునకు ఆస్తి పన్నులు విధించుటకుగాను పెద్దాపురం మునిసిపల్ కౌన్సిలువారు ది. 30-7-70 గల నెం. 158 యు గల తీర్మానములో ప్రతిపాదించినారని యిందు మూలముగా తెలియజేయడమైనది. ఇందు విషయమై ఎవరికైతేనూ అభ్యంతరము ఉన్నయెడల యీ ప్రకటన చేసిన తేదీ నుండి నెల దినములలోగా పెద్దాపురం మునిసిపల్ సెక్రటరీగారికి వ్రాతమూలముగా తెలియపర్చుకొనవచ్చును.

ఇండ్లపై పన్ను

(ఎ) ఇండ్లు వాటికి ఆనుకొనియున్న స్థలములపై ఆయా ఇండ్లు స్వంతదారుని అనుభవములో వున్నచో మూలధనపు విలువపై అర్థ సంవత్సరమునకు పన్ను.

నూటికి

మూలధనపు విలువ	సాధారణ పనులకు	నీటి పనులకు	మురుగు నీటి పనులకు	లైటింగు పనులకు	స్కావెంజింగు పనులకు	మొత్తము
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	రూ.	రూ.	రూ.	రూ.	రూ.	రూ.
రూ. 1 నుండి రూ. 1,500 వరకు	0-08	0-04	0-02	0-04	0-02	0-20
రూ. 1,501 నుండి రూ. 3,000 వరకు	0-10	0-05	0-02½	0-05	0-02½	0-25
రూ. 3,001 నుండి రూ. 10,000 వరకు	0-12	0-06	0-03	0-06	0-03	0-30
రూ. 10,001 నుండి రూ. 20,000 వరకు	0-18	0-09	0-04½	0-09	0-04½	0-45
రూ. 20,001 నుండి రూ. 25,000 వరకు	0-20	0-10	0-05	0-10	0-05	0-50
రూ. 25,001 నుండి పైబడి	0-22	0-11	0-05½	0-11	0-05½	0-55

(బి) ఇండ్లు వాటిని ఆనుకొనియున్న స్థలములపై ఆ యా ఇండ్లు అద్దెకు యివ్వబడినచో సంవత్సరపు అద్దె విలువపై నూటికి అర్థ సంవత్సరమునకు పన్ను.

నూటికి

సంవత్సరపు అద్దె విలువ	సాధారణ పనులకు	నీటి పనులకు	మురుగునీటి పనులకు	లైటింగ్ పనులకు	స్కావెంజింగు పనులకు	మొత్తము
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	రూ.	రూ.	రూ.	రూ.	రూ.	రూ.
రూ. 1 నుండి రూ. 300 వరకు	4-40	2-20	1-10	2-20	1-10	11-00
రూ. 301 ,, రూ. 600 ,,	4-50	2-25	1-12½	2-25	1-12½	11-25
రూ. 601 ,, రూ. 1200 ,,	4-60	2-30	1-15	2-30	1-15	11-50
రూ. 1201 ,, రూ. 2,400 ,,	4-70	2-35	1-17½	2-35	1-17½	11-75
రూ. 2,400 కు మించి	4-80	2-40	1-20	2-40	1-20	12-00

పై సూచించిన ఆస్తి పన్నుపై 20 శాతము విద్యా

దేశం నలుమూలలా విజృంభిస్తున్న భూ ఆక్రమణోద్యమానికి విజయం తథ్యం

గుంటూరులో శ్రీచంద్ర రాజేశ్వరరావు ఉద్ఘాటన; ఎట్టి త్యాగానికైనా సిద్ధంకావాలని కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలకు పిలుపు

గుంటూరు, ఆగస్టు 24

దేశం నలుమూలల నుండి పరవళ్ళు తొక్కుతూ విజృంభిస్తున్న భూ ఆక్రమణ ఉద్యమం విజయం సాధించటం తథ్యమనీ; దీన్ని ఏ శక్తి అడ్డుకోలేదనీ నొక్కి వక్కాణిస్తూ, అందుకు కమ్యూనిస్టుపార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ ఉద్యమానికి ముందుండి నాయకత్వం వహించాల్సిన మహత్తర బాధ్యతను నెరవేర్చుటలో ఎంతటి త్యాగానికైనా సంసిద్ధం కావాలని గుంటూరు పట్టణ, తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల జనరల్‌బాడీ సమావేశంలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు పిలుపిచ్చారు.

ప్రజాతంత్ర, అభ్యుదయ కాముకశక్తులన్నీ ఈ మహోద్యమంలో నాయకత్వం వహించాల్సిన ఈ తరుణంలో మార్క్సిస్టు నాయకులు దీన్ని రాజకీయ స్టంటు అని హేళన చేయటం వారి విద్రోహపూరిత, అవకాశవాద వైఖరికి నిదర్శనమని శ్రీ రాజేశ్వరరావు నిశితంగా ఖండించారు.

500 మంది కార్యకర్తలు హాజరయిన ఈ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రాజేశ్వరరావు ఇంకా ఇలా అన్నారు.

భూమి కొద్దిమంది ధనార్యుల చేతుల్లో కేంద్రీకరింపబడి వుండగా దేశం అభివృద్ధి ఏమీ కొరుకు, వస్త్రవిహీనుడు నిరుద్యోగి, ఇంకా పొందిన భూస్వామి ఆక్రమించుకున్నారు. అట్లే పీహారులో దున్నుతాంతాలకు 5 వేల ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలో రాజా పశుపతి అనే ఒక దొంగ వ్యాపారి స్వగ్రామంతోనూ ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నాడు. ఆంధ్రదేశంలో నల్లగొండ జిల్లాలో 5 వేల ఎకరాల భూమివుంది.

ఇది చాలక ప్రజాప్రభుత్వ అంక భూమిలో 3 వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. తమిళనాడులోని తంజావూరు జిల్లాలో కమ్యూనిస్టు త్యాగధనులైన ఆనే ప్రజలపై 14 వందలకొలది ప్రయత్నభూమి ఇండస్ట్రియల్ ఫ్యాక్టరీ, పెట్రోల్ మిల్లులపేర తోటలు, పశువుల క్షేత్రాలక్రింద వున్నవి.

ఆంధ్రలో చివరకు ముఖ్యమంత్రి అను భూ ఆక్రమణోద్యమానికి వ్యతిరేకంగా పోరాటంగా చిత్రించుటకు ప్రయత్నం ప్రారంభించారు. పత్రికల్లో గగ్గోలుపెట్టారు. కమ్యూనిస్టుపార్టీ నాయకులు, రైతు సంఘ నాయకుల మీదకు నిరాధార అరెస్టు కావటంతో ఆ ప్రచారంకు కాలోచం పట్టింది.

అంతర్జాతీయ రంగంలో సోషలిస్టు శక్తుల పెంపుదల

ఇదే సమయంలో అంతర్జాతీయంగా సోవియట్ యూనియన్ నాయకులకోసం, సోషలిస్టు దేశాల కృషివల్ల సోషలిస్టు శక్తుల బలం రోజు రోజుకూ పెరుగుతున్నది.

సంహారంలో నిరుపమాన అందమైన నాయకత్వాన అభివృద్ధికాముక శక్తుల ప్రముఖత్వం ఎక్కువయింది. అమెరికా దేశాల సోవియట్ యూనియన్ సహాయాన్ని వివిధరీతులుగా ఉపయోగించుకుంటున్నాయి. ఆఫ్రికాలోని నూతనంగా స్వాతంత్ర్యం పొందిన కొన్ని దేశాలు బ్రిటన్ అమెరికాలను త్రోసిరాదంటున్నాయి.

చివరకు పశ్చిమజర్మనీ అమెరికా, బ్రిటన్ దేశాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా సోవియట్ యూనియన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నది.

మార్క్సిస్టు పార్టీ అవకాశవాద వైఖరి

ఇటువంటి స్థితిలో ప్రజాతంత్ర పక్షాలన్నీ ఎకమై ఈ భూ ఆక్రమణోద్యమాన్ని కొనసాగించాలి. తమిళనాడులో మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు భూ ఆక్రమణ పోరాటాన్ని రాజీయుస్టంట్ అని హేళన చేస్తున్నారు. వారు జనసంఘ్ స్వతంత్రపార్టీ, సిండికేట్‌తో చేతులు కలిపి కేంద్రంలో ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని పడగొట్టాలని, కమ్యూనిస్టుపార్టీ అధికారము తగ్గించాలని కృషి చేస్తున్నారు.

బెంగాల్‌లో కార్మికులకు వ్యతిరేకంగా ఇండియన్ ఆక్సిజన్ యూనిట్ మీద అయిన ఇంగ్లీషు పెట్టుబడిదారులతో రాజీచేసుకొన్నారు. బెంగాల్‌లో నక్సలైట్లను పట్టించి కాల్చిండటం, ఇతర పార్టీలపై దాడులు చేయటం ప్రధాన కార్యక్రమంగా కొనసాగిస్తున్నారు.

కేరళ రాష్ట్రంలో ముస్లీంలీగ్ అధ్యక్షుడు నాయకుడు మహమ్మద్ కోయా తమ కూటమిలో నుండి బయటకు వెళ్ళిన తమిళ కనిపో జనసంఘంవారా చేయనంతటి దుష్ప్రచారానికిసిద్ధమయ్యారు. రేపు కేరళలో జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో ఎస్.ఎస్.ఏ.ని అడ్డుగావుంచుకొని జనసంఘంతోను, సిండికేట్ కాంగ్రెస్‌తోను కలిసిపోవటం సంభవిస్తున్నది.

భూ ఆక్రమణ పోరాటానికి విజయం తథ్యం

శ్రీ రాజేశ్వరరావు తమ పుస్తకాన్ని ముగిస్తూ దేశరాజకీయ పరిస్థితులలో ఒక నూతన దశ ఎర్పడిందని పేర్కొన్నారు.

భూ ఆక్రమణ పోరాటం వెల్లువలా వ్యాపించిందని ఈ మహోద్యమం విజయం పొందటం తథ్యమని ఏ శక్తి ఈ మహోద్యమాన్ని నిలువరించలేదని ఉద్ఘాటించారు. కమ్యూనిస్టుపార్టీ నాయకులు, కార్యకర్తలు విప్లవ పైనిలువులవలె ఈ మహాపోరాటం ముందుండి నాయకత్వం వహించి విజయం వంతం చేయాలని ఆదేశించారు.

పారిశుద్ధ్య పనివారికి ఇళ్ళ నిర్మాణం

భీమవరంలో

భీమవరం, ఆగస్టు 23

భీమవరం పురపాలక సంఘానికి మంచి నీటి సరఫరా పథకం పూర్తి చేయటమే 14 లక్షల 77 వేల రూపాయలు తీసివేసి కార్పొరేషన్ అప్పు మంజూరు చేసింది. ఈ విషయమై అగ్రిమెంటు చేసుకొనుటకు మున్సిపల్ కార్యదర్శికి అధికారమిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది.

ఇటీవల జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇళ్ళు కట్టుటకు 55 వేల 9 వందల రూపాయలు మంజూరుచేస్తూ తీర్మానించారు.

ఈ సందర్భంలో శ్రీ కొండేపూడి కృష్ణ మోహనరావు ప్రసంగిస్తూ కేవలం కాగితం మీద మంజూరైనాక, కార్యరూపం దరించడం అనేది ముఖ్యమని అన్నారు.

మున్సిపాలిటీ అప్పులు పుట్టుకోవడమ గాని పనివారియొక్క అలసాలనాన్ మాత్రం కనిపించుట లేదన్నారు.

దానిపై కార్యదర్శి సమాధానమిస్తూ పని వారి ఇళ్ళ నిర్మాణం ఒక సంవత్సర కాలంలో పూర్తిచేసి ఇవ్వగలమని అన్నారు.

శ్రీ వేంద్ర నరసింహమూర్తి మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు చాలా అధ్వాన్న స్థితిలో వున్నాయన్నారు.

పాసింజర్స్ లయన్స్ క్లబ్ సమావేశం

పామ్మూరు, ఆగస్టు 23

లయన్స్‌క్లబ్ గవర్నర్ శ్రీ వీరోక్కయ్య, పారియా ఆగస్టు 18 వ తేదీ పామ్మూరులోని సందర్భంలో స్థానిక లయన్స్‌క్లబ్‌సమావేశంజరిగింది. శ్రీ ఆలపాటి సుబ్బారాయుడు సభ్యత్వంలో జరిగిన ఈ సమావేశానికి డా. శేషగిరిరావు అధ్యక్షత వహించారు.

లయన్స్‌క్లబ్ గవర్నర్ శ్రీ వి. ఇ. పారియా లయన్స్‌క్లబ్ ముఖ్యోద్దేశం, దాని పేరు, క్రమశిక్షణ గురించి వివరించారు. క్లబ్ బులిటెన్‌ను శ్రీ పారియా ఆవిష్కరించారు. సభానంతరం విందు జరిగింది.

విజ్ఞాన ప్రపంచం

మంచుతో నీటిని మరిగించగలమా?

పుర్రెగే నీటితో సాధ్యంకాదనిపించుతో సాధ్యమవుతుందనుకోవడమేమిటని మీరన వచ్చు. కాని, తొందరపడకండి ఇంతకు పూర్వం ప్రయోగంలో వుపయోగించిన గాజు సీసానే తీసుకుని మరొక ప్రయోగంచేసి చూడండి.

ఆ సీసాలో సగానికి నీరు నింపి మరిగే ఉప్పునీటిలో ఉంచండి. సీసాలోని నీరు మరుగుతూండగా సీసాని పైకితీసి దానికి బిరడా గట్టిగా బిగించండి దాన్ని తలకిందులుచేసి, మరుగడం నిలిచిపోయేదాకా ఆగండి. తరువాత దానిపైన మరిగేనీరు పొయ్యండి సీసాలోని నీరు మరుగడు. కాని సీసా అడుగుమీద కొంచెం మంచు పెట్టినా లేక దానిమీద సూదులు తన్నిన్నట్లు పోసినా సీసాలోని నీరు మరుగనారంభిస్తుంది. మామూలు, మరిగేనీరు చెయ్యలేని పని మంచు చేసింది.

ఇందులో ఎంతో విడ్డూరమైన విషయమేమంటే సీసాని చేత్తో పట్టి చూస్తే అదేమంత వేడిగా కూడా వుండదు. అయినా లోపలి నీరు మరుగడం మీరు మీ కళ్ళారా చూస్తారు.

దీనికి కారణమేమంటే మంచు సీసా గోడలను చల్లబరుస్తుంది. లోపలి ఆవిరి ద్రవీభవించి నీటి బిందువులుగా మారుతుంది. సీసాలోని నీరు మరిగినప్పుడే దానిలో ఉండే గాలి పైకి నెట్టబడటంవల్ల ఇప్పుడు సీసాలోని నీటిపై గల ఒత్తిడి చాలా తక్కువ. పీడనం తక్కువగా ఉన్నప్పుడు నీరు తక్కువ ఉష్ణోగ్రతలో మరుగుతుందని మీకు తెలుసు. అందువేత ఇప్పుడు సీసాలోని నీరు వేడి లేకుండానే మరగడం మరం చూస్తాం.

సీసా గోడలు మరీ సన్నదైనవి కనుక లోపలి ఆవిరి ఆకస్మికంగా ద్రవీభవించడం వల్ల చిన్న పేలుడు లాంటిది జరగవచ్చు. లోపలి ఒత్తిడి బయటి ఒత్తిడిని నిరోధించలేని కారణంచేత సీసా అణుచుకు పోవచ్చు (ఈ సందర్భంలో "పేలుడు" అనే మాట అంతగా సరియైనది కాదు.) అందుచేత సీసా గోళాకారంగా ఉండేలాగు చూడటం మంచిది. అప్పుడు పెరుగుతూ గాలి ఒత్తిడికి బాగుగా వుండే భాగంపైన కలుగుతుంది.

కిరసనాయిలుకు, నూనెకు వాడే రేకు డబ్బాతో ఈ ప్రయోగం చెయ్యటం చిరకాలకరం. అందులో కొంత నీరుపోసి మరిగించి, దానికి గట్టిగా బిరడాబిగించి దానిపైన తన్నిన పొయ్యండి. కొనలు అవిరి బిల్లదనానికి నీరెక్కిపోయినందువల్ల బయటి గాలి ఒత్తిడికి డబ్బా చెండనే అణచుకు పోతుంది. దాన్ని బదులైన సుత్తితో కొట్టినట్లుగా డబ్బా పొట్టబడుతుంది.

నీరు నిప్పునెందు కార్పేస్తుంది?

ప్రశ్న తేలికయినాగాని సరియైన సమాధానం అందరూ చెప్పలేరు. నీరు నిప్పును ఏం చేసేనే సంగ్రహంగా వివరిస్తాను. అందుకు మీరు అర్యంతరం చెప్పకుండుంటాను.

మొదటి సంగతి: నీరు నిప్పును సోకుతూనే ఆవిరి అయి తద్వారా కాలే వస్తువు తాలూకు వేడిని పెద్దమొత్తం హరించేస్తుంది. వల్లని నీటిని 100° సి దాకా కాచడానికి ఎంత వేడి అవసరమో మరుగుసీటిని ఆవిరిగా మార్చడానికి అంతకు 5 రెట్లు ఎక్కువకు వేడి అవసరం మరి.

రెండవ సంగతి: నీరు ఆక్రమించిన చోటున్నా అది ఆవిరిగా మారి ఆక్రమించే చోటు అనేక వందల రెట్లు అవుతుంది. ఈ ఆవిరి మండే వస్తువును చుట్టుముట్టి దానికి గాలి అందకుండా చేస్తుంది. గాలి అందితేనాని దహనం సాధ్యంకాదు.

నిప్పు నార్పే శక్తి నీటికి మరింతగా కలిగించడానికి దానిలో తూకానికుండు కలపడం కద్దు. ఇది పైకి కనబడినంత అర్థంలేని ఎత్తుకాదు. తుషారకిమందు క్షణంలో మండడమోకాక మండని వాయువుగా మారి నిప్పుమీద విసురుగా చేస్తుంది. ఈ వాయువు మండే వస్తువును చుట్టుముట్టి దహనానికి అడ్డు వస్తుంది.

తెగిన కాళ్లూ చేతుల్ని కుట్టిబాగుచేయవచ్చు

54 ఏళ్ళవృద్ధుడు రైలుకు ప్లాట్‌ఫారంకు మధ్యపడి రెండు కాళ్ళూ పోగొట్టుకున్నాడు. బెల్జియన్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు 8 గంటల పాటు ఆపరేషన్ చేసి తెగిన కాళ్ళను తిరిగి కుట్టివేయ కలిగారు. నరాలు, ఎముకలు, కండరాలు తిరిగి శక్తివంతం చేయబడినాయి. రక్త ప్రసరణ వున్నదాకా జరిగేట్లు చేయబడింది. ఎలక్ట్రో షాక్‌తో చికిత్స ద్వారా రోగి నిలిచి ఇతరుల సహాయం లేకుండానే నడవగలిగాడు.

వేగంగా వచ్చేస్తే రైలుబండిలోనుంచి పడి చేతిని పోగొట్టుకున్న 8 యేళ్ళ కుర్రవాడి విషయంలో గూడా ఈ శస్త్రచికిత్స జయప్రదమైంది. రైలుబండిలో పడిపోయిన తెగిన చేయి ఎన్నో గంటల అన్వేషణ తర్వాత దొరికింది. చికిత్స ఆనంతరమని శాస్త్రవేత్తలు మొదట తలచారు. అయినా ధైర్యంతో శస్త్రచికిత్స జరిపి. చేతిని తిరిగి కుట్టి, మామూలు చేయగలిగారు. ఇలాగే ఎరోనేట్ షాప్ట్ ప్రమాదంలో చేతిని పోగొట్టుకున్న యువకుడికి శస్త్రచికిత్స జరిపి విజయవంతంగా చేతిని తిరిగి కుట్టి చేయడం జరిగింది.

సూర్యుని సమీపంలో అయస్కాంత మండలాలు

సూర్యుని సమీప రోదసీలో అయస్కాంత మండలాలున్నట్లు సోవియట్ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

ఈ పరిశోధనం పరిశీలనం నిటను, ఆస్ట్రేలియా దేశాలలోని శాస్త్రజ్ఞులు జరిపిన రేడియో జగోళ పరిశోధనలచే ధృవపడ్డాయి. రాకెట్ల సహాయంతో జరిగిన పరిశోధనలు యీ అయస్కాంత మండలాలాను కేంద్రావరణ రేఖలు సూర్యునికి భూమికి మధ్యనున్న రోదసీ ప్రదేశమంతటి వ్యాపించి వున్నాయని తేలాయి చేయి.

కళ్ళకు ప్లాస్టిక్ అద్దాలు

స్పర్శలోదనాలను గాను ప్లాస్టిక్‌తో తయారు చేయబడిన కొత్తరకం ఎగరని అద్దాలను జర్మనీలోని జైస్ సంస్థ తయారు చేసింది. మామూలుగా గాజు అద్దాలపైన ఎన్నో రెట్లు సుగుణాలు గల యీ క్రొత్తరకం అద్దాలు మామూలు గాజు అద్దాల వలెనే మామూలు ప్లాస్టిక్‌లా గీతలుపడవు. అదేగాక యీ సంస్థ కను గుడ్డు వెనుక భాగంపై శస్త్రచికిత్స జరపడానికి క్రొత్తరకం సాధనాన్ని తయారుచేసింది. తేలోపంతమైన కాంతిపుంజాలను సందించి శక్తివంతమైన ఒకేకిరణంగా యీసాధనంయారాపొందిస్తుంది. ఇక కంటికి సంబంధించిన శస్త్ర చికిత్సా రంగంలో శస్త్ర నిపుణులు ఇంతవరకూ ఉపయోగిస్తున్న అయస్కాంతాన్ని వదలి ఇక కిరణాంతో ఆపరేషన్లు చేయవచ్చు. పై చెప్పిన రెండిటికీ గాక డాక్టరుకు ఉపయోగించే క్రొత్తరకం మైక్రోస్కోపును గూడా పైచెప్పిన సంస్థ అభివృద్ధి పరచింది. సూక్ష్మతి సూక్ష్మ కణాన్నిగూడా కోరినరెట్లు పెద్దదిగా చేసి చూసేందుకుగాక దానిని ఫోటోగ్రాఫు చేయటానికి, రికార్డు చేయటానికి కావలసిన అమరికల్ని యీ సాధనం కలిగివుంది.

రేడియో

బుధవారం ఆగస్టు 26
శక 1892 ★ భాద్రపద - 4

విజయవాడ

357.1 మీ (840 కిలో సైకిళ్లు)

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని. సుమధుర సంగీతం, కన్నడ భక్తిగీతాలు; 6.40 అం. వా; 6.45 పూర్తిముక్తావళి; 6.50 పాలం పనులు; 7.00 తె. వా; 7.15 హై. లెవ 7.45 హిందీ పాఠం; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 యువభారతి; 9.00 హై. వలె; 9.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 చిత్రతరంగిణి; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 మహిళా సమాజం: శ్రీల కార్యక్రమము; 1.30 ఆం. వా; 1.40 ఎనిమిదింటలు; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన; 2.01 హీరాబాయ్ బరోడేకర్; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 మద్దులపల్లి లక్ష్మీ నరసింహశాస్త్రి: గ్రాంథం; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 లలిత సంగీతం; 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 మధుపన్ : హిందీలో కార్యక్రమము; 6.45 విలుగువాణి; 7.00 తె. వా; 7.15 నంద సీమలు; 7.45 యువభారతి హై. రిలే; 8.15 రేడియో వార్తాహారిణి హై. రిలే; 8.30 చిత్రతరంగిణి; 8.45 హిం. వా; 9.00 ఆం. వా; 9.15 సరస వినోదిని - సమస్యా పూరణం; 9.30 డిబేట్; 10.00 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి: గ్రాంథం; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సైకిళ్లు)

ఉదయం: 6.25 వందేమాతరం; 6.30 భక్తిరంజని; 7.00 తె. వా; 7.15 యం. యల్. ఎల్లుల్లాగ్రాంథం; 7.45 సంకీర్తనం; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 వి. వలె; 9.00 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి - టెలివిజన్; 9.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.20 హిందీ పాఠము; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 మహిళా సమాజం శ్రీల కార్యక్రమం; 1.30 ఆం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు; 6.15 ఉ. వా; 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం; 6.30 గ్రామసీమలు; 7.00 తె. వా; 7.10 వెలుగుబాట; 7.30 చిత్రసీమ; 7.45 యువభారతి; 8.15 వార్తాహారిణి; 8.30 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి - టెలివిజన్; 8.45 క్రీడారంగ సమీక్ష; 8.45 హిం. వా. (కడప - విశాఖపట్టణాలు మాత్రం); 9.00 ఆం. వా; 9.15 నడుస్తున్న చరిత్ర; 9.30 డిబేట్; 10.00 వి. వలె; 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన, జన గణ మన ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సైకిళ్లు)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రా॥ 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సైకిళ్లు)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు.

హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సైకిళ్లు)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 ఆం. వా; 6.45 సుగం సంగీత్; 7.00 అంబాదాస్ అస్థే - భయాల్; 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 చిత్రవథ్ సే; 2.10 ఉ. వా; 2.20 విలయ విద్యాసుధ; 2.30 ఉన్నత పాఠశాలలకు (తర్జుమా); 2.50 విలయ విద్యాసుధ; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 తన్నదమూల కార్యక్రమం; 8.30 విలాస సంగీతం; 8.35 ఈ రోజు పార్లమెంటులో; 8.45 హిం. వా; 9.00 చిత్రవథ్ సే; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.00 అంబాదాస్ అస్థే - భయాల్; 10.30 జన గణ మన; సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సైకిళ్లు)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళ ధ్వని; 7.00 తె. వా; 7.15 సంగీతమంజరి; 7.30 మాధవి రాజగోపాలన్ - గ్రాంథం; 8.00 హిం. వా. 8.15 ఆం; వా; 8.30 ప్రసార సమాప్తి.

211.3 (1420 కిలో సైకిళ్లు)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 ఆం. వా; 1.40 వాద్యగోష్ఠి; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సైకిళ్లు)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 ఆం. వా; 6.05 కార్యక్రమవివరణ; 6.15 వాద్య సంగీతం; 6.30 చెడిపోయిన కొడుకు: నాటిక; 7.00 తె. వా; 7.15 చిత్ర గానం; 7.30 రంగనాథ్ విజయ రాఘవన్; 8.15 సంగీతమంజరి; 8.30 విశాల సంగీతం; 8.35 ఈ రోజు పార్లమెంటులో; 8.45 హిం. వా; 9.00 ఆం. వా; 9.15 స్పాట్‌లైట్; 9.30 డిబేట్ డి. రిలే; 10.00 పాశ్చాత్యసంగీతం; 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన జన గణ మన - ప్రసార సమాప్తి.

ఉత్తిషోత్తిష్ఠ - అన్నదాత!

— చిరంజీవి

చెరబడ్డ భూమాత - సీతమ్మ తల్లిరా!
విడిపించరా బిడ్డ - విడిపించు!
దశకంఠ ధనపతులు కసిబట్టి పసిగట్టి
దొడ్డిదారిన వచ్చి దోచుకొన్నారు!
పాడులంకల నడుమ బంధించినారు
ఆ తల్లి శోకాలు ఆలించరా! -చెరబడ్డ-

ఈ గాలి ఈ నీరు ఈ నేలతల్లి
ఒకడబ్బసొత్తంటె ఒప్పుకుంటార?
ఈ లక్ష లేకరాలు ఇన్నిబంజర్లు
ఒకడ తసొమ్మంటె ఊరుకుంటార? -చెరబడ్డ

కరుణానిధులమంచు గప్పాలుకొట్టి
కృష్ణభగవాన్లమని కోస్తారుకోత!
మనకళ్ళలో దుమ్ముమసి చల్లుతారు
ఒకకంట కనిపెట్టి ఉండాలిమీరు! -చెరబడ్డ

ఈ రైతుకూలీలు ఎవరయ్య వీరు?
అవనికేఅన్నమిడు అన్నదాతలుర!
వాళ్ళనోళ్ళనుగొట్టి బతుకుతానంటె
దేవదేవుంకూడ తన్నితగిలేస్తారు -చెరబడ్డ-

ఆకొన్నలోకాలు ఏకమైలేస్తె
ఏడేడులోకాలు ఎగిరిపోతాయి!
బంగారుగద్దెలిక పట్టీలుకొట్టి
కనరానిఉబిలో కలిసిపోతాయి! -చెరబడ్డ-

కార్మికుల్ కర్షకుల్ కలిసికట్టుగలేచి
భూమాతల విముక్తి పోరాటమునదూకి
నేలతల్లిల చేతి నిగళాలుతెంచి
అమ్మ ఒడిచేరి మనమాడుకోవాలి -చెరబడ్డ-

— నార్ల చిరంజీవి

బిర్లా కుటుంబస్వాధీనంలో 80 వేల ఎకరాలు

గత పది సంవత్సరాలలో దేశంలో పనిచేసే ప్రభుత్వ భూమి నంతటిని జమీందార్లు, ఆగ్రహదార్లు, మాజీ మహారాజులు, భూస్వాములు, కోటీశ్వరులు కొందరు కాంగ్రెసువారు, వారి అనుయాయులు కబళించివేశారని శ్రీ రాజేశ్వరరావు పేర్కొని దొంగవ్యాపారులు చీకటిబజారులో సంపాదించిన సొమ్మును మార్చుకొనుటకు వ్యవసాయదారులపై వున్న లేనందున, కొన్ని రాష్ట్రాలలో అతి తక్కువ వున్న వున్నందున వ్యవసాయ రంగంలోనికి పైకం ఎగబెంచి ప్రభుత్వ భూములను అందాలకు అందాలు కబళించి వేసినట్లు యీ ఉద్యమ సందర్భంగా లెక్కలు తీయగా తెలిసిందని అన్నారు. ధనాఢ్యవర్గాలదురాక్రమణ వల్లఈనాడు బిర్లాకుటుంబానికి 15వందలకోట్ల రూపాయలు పరిశ్రమలలో వున్నదని, 150 కంపెనీలు మనదేశంలోను, మరో 6 కంపెనీలు విదేశాలలో నువున్నవని స్వాతంత్ర్యానికి పూర్వం ఈ బిర్లా కుటుంబానికి 14 కోట్ల రూపాయలు మాత్రమే వున్నవని, మిగిలిన సంపదంతా స్వాతంత్ర్యా నంతరం సంపాదించిన దేనని అంటూ ఆ బిర్లా కుటుంబ స్వాధీనంలో వివిధ రాష్ట్రాలలో 80 వేల ఎకరాల భూమి వున్నదని శ్రీ రాజేశ్వరరావు వివరించారు.

ఈ బిర్లా కుటుంబం మధ్యప్రదేశ్‌లో కాగితం మిల్లుపేర 1600 ఎకరాలు ప్రభుత్వ భూమి నిలవహరించారని, ప్రజా వినియోగ కార్యక్రమం పేరుతో ప్రక్కనున్న రైతువద్దనుంచి మరో 400 ఎకరాల భూమిని అతి చౌకరేటులో ఆక్రమించుకున్నారు. ప్రభుత్వం నాగిరం పరిశ్రమలో పనిచేస్తున్న యూనిట్లపై చట్టం పెంచుతున్నది. కాని, వాటి చేయి, వేపు వెనగ, గోధుమలు మున్నగువంటివి ఎక్కువ భాగంలో పండిస్తూ వ్యవసాయ రంగంలో కూడ గుత్తాధిపత్యాన్ని ఏర్పరచు కుంటున్నారు.

నీలగిరి కొండలమీద 18 వేల ఎకరాలు

అట్లే తమిళనాడులో నీలగిరి కొండలపై 19 వేల ఎకరాల భూమి వున్నదని శ్రీ రాజేశ్వరరావు పేర్కొని మధ్యప్రదేశ్‌లో కాగితం పరిశ్రమ నిర్వహణలో ప్రభుత్వానికి కోటిన్నర రూపాయలదాకా ఉన్నదనిచెప్పారు. బిర్లా కుటుంబ లాభార్జనను ప్రభుత్వం అడ్డుకాకుండా పుండుటకు గాను 10 మంది బిర్లా ఏజెంట్లు వివిధ పార్టీల పక్షంగా పార్లమెంటులో వున్నారని శ్రీకార్మికులు పిల్చితే ప్రభుత్వం తమాషాలతో దరుడు పురుషోత్తమరెడ్డి కూడ ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నాడు. ఈ విధంగా దేశం నలుమూలలో పెద్ద పెద్ద ధనాఢ్యులు భూస్వాములు, దొంగవ్యాపార్లు, జమీందార్లు, మాజీ మహారాజులు, కొందరు కాంగ్రెసు మంత్రులు, వారి చుట్టాలు, పందలు - వేలు ఎకరాలు ప్రభుత్వ భూములను అందాలకు అందాలు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారు.

ఇది చాలక, గిరిజనులు, ఆదివాసులు మున్నగు వెనుకబడ్డ వారికి అప్పులు ఇచ్చి ఆదరించి బెదిరించి వారి భూములను ఆక్రమించుకొన్నారు. భూమి సంబంధిత ఆందోళన ప్రారంభిస్తే ప్రభుత్వం భూములు లేవంటున్నదీ; ఈ భూములన్నీ ఎక్కడివి? ఇది చాదస్తమట్లు ప్రభుత్వ పెద్దలనే పేరుతో 3 కోట్ల ఎకరాలు పారిపోయి బంగాళా క్రింద పోయినట్లు, ఆ భూములు తమిళనాడు జిల్లాలో రాజపాడియా అను దొంగ వ్యాపారి స్వాధీనంలోవున్న ప్రభుత్వ భూములను ఆక్రమించుకొనుటకు రైతులు, వ్యవసాయ కార్మికులు పోరాడితే ప్రభుత్వం తమాషాలతో ధనాఢ్య వర్గాలకు వత్తాసుగా నిలుస్తున్నారు. గుంటూరు ప్రజలపైకి రెచ్చగొడుతున్నారు. ప్రజాబలం ఆందోళన ఉధృతాన్ని చూచి తోకముడిచి విక్రమిస్తున్నారు.

తాతాలు, బిర్లాలు, మున్నగు ధనాఢ్య వర్గాల పెంపుదలను అరికట్టనిదే భూ కేంద్రీకరణను రద్దుచేయనిదే దేశాన్ని బాగుచేయలేము అని తేలిపోయింది.

ఇదే సమయంలో మోర్జీ, విజయరాజు, కామరాజ్ వర్గాలకు సిండికేట్ ప్రజా ప్రభుత్వమును కూల్చు చేయు పరగొట్టే అణచివేయాలంటున్నారు. జనసంఘ్, స్వతంత్ర పార్టీలు కమ్యూనిస్టులను అణచివేయాలని కేకలేస్తున్నారు.

కాని ఇందిరాగాంధీ వర్గం అట్లా అనటం అసాధ్యం. కొంతమేరకైనా పరిస్థితిని నిర్మూలించుటకు భూములు ఇవ్వనిదే లాభం లేదంటున్నారు. అంతటితో ఇందిరాగాంధీని కమ్యూనిస్టు అని ప్రచారం ప్రారంభించారు; ఇందిరాగాంధీ ఇప్పటికీ పెట్టుబడిదారులకే నాయకురాలే.

భూ పోరాటాన్ని మొదట నక్సలైట్ గ్రూపులను ఆక్రమించుకున్నారు. ఈ విధంగా దేశం నలుమూలలో పెద్ద పెద్ద భూస్వాములు, దొంగవ్యాపార్లు, జమీందార్లు, మాజీ మహారాజులు, కొందరు కాంగ్రెసు మంత్రులు, వారి చుట్టాలు, పందలు - వేలు ఎకరాలు ప్రభుత్వ భూములను అందాలకు అందాలు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారు.

భూ ఆక్రమణ పోరాటాన్ని మొదట నక్సలైట్ గ్రూపులు ప్రారంభించినవి. ఈ పోరాటం క్రమేణా పెరుగుతూ వచ్చి ఇప్పుడు కర్నాటక, కేరళ, ఆంధ్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ఉధృతమవుతూ వచ్చి ఇప్పుడు ఈ పోరాటం

దేశం నలుమూలలా విజృంభిస్తున్న భూ ఆక్రమణోద్యమానికి విజయంతథ్యం

గుంటూరులో శ్రీచండ్ర రాజేశ్వరరావు ఉద్ఘాటన; ఎట్టి త్యాగానికైనా సిద్ధంకావాలని కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలకు పిలుపు

గుంటూరు, ఆగస్టు 24

దేశం నలుమూలల నుండి పరవళ్ళు తొక్కుతూ విజృంభిస్తున్న భూ ఆక్రమణ ఉద్యమం విజయం సాధించటం తథ్యమనీ; దీన్ని ఏ శక్తి అడ్డుకోలేదనీ నొక్కి వక్కాణిస్తూ, అందుకు కమ్యూనిస్టుపార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ ఉద్యమానికి ముందుండి నాయకత్వం వహించాల్సిన మహత్తర బాధ్యతను నెరవేర్చుటలో ఎంతటి త్యాగానికైనా సంసిద్ధం కావాలని గుంటూరు పట్టణ, తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల జనరల్‌బాడీ సమావేశంలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు పిలుపిచ్చారు.

ప్రజాతంత్ర, అభ్యుదయ కాముకశక్తులన్నీ ఈ మహోద్యమంలో నాయకత్వం వహించాల్సిన ఈ తరుణంలో మార్క్సిస్టు నాయకులు దీన్ని రాజకీయ స్టంటు అని హేళన చేయటం వారి విద్రోహపూరిత, అవకాశవాద వైఖరికి నిదర్శనమని శ్రీ రాజేశ్వరరావు నిశితంగా ఖండించారు.

500 మంది కార్యకర్తలు హాజరయిన ఈ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రాజేశ్వరరావు యింకా ఇలా అన్నారు.

భూమి కొద్దిమంది ధనాఢ్యుల చేతుల్లో కేంద్రీకరింపబడి వుండగా దేశం అభివృద్ధి నీరు కొదువు, వర్షవిహీనత నివసను పొందిన భూస్వామి ఆక్రమించుకున్నారు. అట్టి భూములలో దున్నుతూంటారా లేదీ ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారు. వక్కలగడ్డ జిల్లాలో రాజా తమిళనాడు ఒక దొంగ వ్యాపారి వ్యవసాయంతోనూ ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారు. ఆంధ్రదేశంలో దుల్లపల్లి జమీందారుకు 5 వేల ఎకరాల భూమివుంది.

ఇది చాలక ప్రభుత్వ పంపిణీ భూమిలో 3 వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. తమిళనాడులో తంజావూరు జిల్లాలో కమ్యూనిస్టు త్యాగధనుడు అనే ప్రజాసంఘ 14 వందలఎకరాలు ప్రభుత్వభూమి ఉండవారా ఫ్యాక్టరీ, పెట్రోల్ మిల్లూపేర తోటలు, నడుపుతున్నారు. కాంగ్రెస్ నాయకులు భూ ఆక్రమణోద్యమానికి వ్యతిరేకంగా పోరాటంగా చిత్రీకరించటమే ప్రచారం ప్రారంభించారు. పత్రికల్లో గగ్గోలుపెట్టారు. కమ్యూనిస్టుపార్టీ నాయకులు, రైతు సంఘ నాయకులు ముందు నిలబడి అరెస్టు కావటంతో ఆ ప్రచారంకు కాలదోషం పట్టింది.

అంతర్జాతీయ రంగంలో సోషలిస్టు శక్తుల పెంపుదల

ఇదే సమయంలో అంతర్జాతీయంగా సోవియట్ యూనియన్ నాయకులకోసం, సోషలిస్టు దేశాల కృషివల్లా సోషలిస్టుశక్తుల బలం రోజు రోజుకూ పెరుగుతున్నది.

సింహళంలో సిరిమావో బండారు నాయకత్వాన అభివృద్ధికాముక శక్తుల ప్రభుత్వం ఏర్పడింది. అరబ్ దేశాలు సోవియట్ యూనియన్ సహకారాన్ని వినియోగించుకుంటున్నాయి. ఆఫ్రికాలోని నూతనంగా స్వాతంత్ర్యం పొందిన కొన్ని దేశాలు బ్రిటన్ అమెరికాలను ద్రోసిరాదంటున్నాయి.

చివరకు పశ్చిమఖండమైన అమెరికా, బ్రిటన్ దేశాల అభీష్టానికి వ్యతిరేకంగా సోవియట్ యూనియన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నది.

మార్క్సిస్టు పార్టీ అవకాశవాద వైఖరి

ఇటువంటిస్థితి, దేశంలోని ప్రజాతంత్ర వర్గాలన్నీ ఎకత్రం ఈ భూ ఆక్రమణోద్యమాన్ని కొనసాగించాల్సిన తరుణంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు భూ ఆక్రమణ పోరాటాన్ని రాజకీయస్టంట్ అని హేళన చేస్తున్నారు. వారు జనసంఘ్ స్వతంత్రపార్టీ, సిండికేట్ కాంగ్రెస్ తోడుదొంగలయి పోరాటాన్ని అడ్డుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి అవకాశవాద వైఖరి వల్ల కమ్యూనిస్టుపార్టీ ప్రతిష్ఠ దిగజారుతుంది. ఇదివరకు అనేకమంది కమ్యూనిస్టు నాయకులు జైళ్ళపాలయి తమ ప్రాణాలు త్యాగం చేసారు. ఈ పోరాటాన్ని ఎదుర్కొనటానికి ఇప్పుడు కమ్యూనిస్టుపార్టీ నాయకులు సిద్ధమవుతున్నారు. కమ్యూనిస్టుపార్టీ నాయకులు, కార్యకర్తలు విప్లవ పైనిలబడవలె ఈ మహాపోరాటం ముందుండి నాయకత్వం వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు.

పారిశుద్ధ్య పనివారికి ఇళ్ళ నిర్మాణం

భీమవరంలో

భీమవరం, ఆగస్టు 23

